క్లుప్తంగా

రైతు కుటుంబాలకు పరిహారం

కోవెలకుంట్ల: మండలంలో అప్పులబాధతో ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు శనివారం పరిహారం అందజేశారు. మండలంలోని సౌదరదిన్నె గ్రామానికి చెందిన రైతు చిన్న బాదుల్లా, లింగాలకు చెందిన ఉసేని వ్యవసాయంలో నష్టాలు సంభవించి అప్పులబాధ తాళలేక ఆత్మహత్య చేసుకోవడంతో రాష్ట్ర ప్రభుత్వం ఆయా కుటుంబాలకు అండగా నిలిచింది. ఒక్కో కుటుంబానికి రూ. 7 లక్షల చొప్పున పరిహారం అందజేసింది. ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి బాధిత కుటుంబాలకు మెగా చెక్కును అందజేశారు. ఏడీఏ సుధాకర్, ఏఓ నిరంజన్ పాల్గొన్నారు.

ఇన్‌చార్జ్ ఏడీఏగా సుధాకర్

కోవెలకుంట్ల: స్థానిక వ్యవసాయ సబ్ డివిజన్ ఇన్‌చార్జ్ ఏడీఏగా సుధాకర్‌ను నియమిస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఇక్కడ రెగ్యులర్ ఏడీఏగా పనిచేస్తున్న కృష్ణమోహన్‌రెడ్డి దీర్ఘకాలిక సెలవుపై వెళ్లడంతో నంద్యాల బయో కంట్రోల్ ల్యాబ్ ఏడీగా పనిచేస్తున్న సుధాకర్‌కు అదనపు బాధ్యతలు అప్పగించడంతో ఆయన విధుల్లో చేరారు.

వ్యక్తికి గాయాలు

సంజామల: మండల పరిధిలోని ముదిగేడు గ్రామ సమీపంలో శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ముక్కమల్లకు చెందిన గడిగే సుదర్శన్‌కు గాయాలయ్యాయి. కడప జిల్లా మైలవరం మండలం, దొమ్మ నంద్యాలకు చెందిన చిట్టిబాబు ట్రాక్టర్ ముదిగేడు సమీపంలో పంక్చర్ కావడంతో రోడ్డు పక్కన ఆపారు. అయితే బైక్‌పై కోవెలకుంట్లకు వెళ్తున్న గడిగే సుదర్శన్ ఆపివున్న ట్రాక్టర్‌ను ఢీకొట్టడంతో గాయాలయ్యాయి. సుదర్శన్‌ను చికిత్స నిమిత్తం నంద్యాలలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లారని తండ్రి సుబ్బరాయుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని ఎస్‌ఐ తెలిపారు.

బెల్లం ఊట ధ్వంసం

ప్యాపిలి: మండల పరిధిలోని మునిమడుగు గ్రామ సమీపంలో శనివారం సెబ్ అధికారులు నాటు సారా తయారీ స్థావరాలపై దాడులు నిర్వహించారు. నంద్యాల అడిషనల్ సెబ్ ఎస్పీ వెంకటరాముడు ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ దాడుల్లో 3,200 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం చేసినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇన్‌స్పెక్టర్ భీమలింగ తెలిపారు. మునిమడుగు సమీపంలోని కొండగుట్టల వద్ద నాటు సారా తయారు చేస్తున్న శివుడు నాయక్, పితవత్ రాముడు నాయక్, రమణ నాయక్, స్వామి నాయక్‌ను అరెస్టు చేసినట్లు తెలిపారు. వారి నుంచి 80 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

తప్పిపోయిన పాపను అప్పగింత

డోన్ టౌన్ : పట్టణంలోని ప్రధాన స్టేట్ బ్యాంక్ వద్ద శనివారం తప్పి పోయిన మహి అనే పాపను కొద్ది గంటల్లోనే పోలీసులకు తల్లిదండ్రులకు అప్పగించారు. పట్టణానికి చెందిన ఈశ్వరమ్మ, ఈశ్వరయ్య దంపతులకు మహి కూతురు. వీరు స్టేట్ బ్యాంక్ సమీపంలో కార్పెంటర్ పనులు చేసుకుంటుండగా మహి ఆడుకుంటూ బయటకు వెళ్లి దారి తప్పిపోయింది. గమనించిన వ్యక్తులు పట్టణ పోలీసులకు అప్పజెప్పారు. తల్లిదండ్రులు పాప ఆచూకీ కోసం వెదకడం ప్రారంభించారు. మహిళా పోలీసు సిబ్బంది లక్ష్మి, అనిత విషయాన్ని ఆరా తీసి తల్లిదండ్రులు గుర్తించి అప్పగించారు.

మసీదు పునర్నిర్మాణానికి భూమి పూజ

బేతంచెర్ల: పట్టణానికి సమీపాన కర్నూలు రహదారిలోని అయ్యల చెర్వులో డబుల్ రహదారి వెడల్పు నిమిత్తం రోడ్డు ప్రక్కన్న ఉన్న మసీదును తొలగించారు. ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి చొరవతో రహదారి ప్రక్కన్న ఉన్న స్థలంలో మసీదు పునర్నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం శనివారం మండల ఖాజీ నూర్ అహ్మద్, ముస్లిం పెద్దలు మూర్తుజావలీ, ఖాజా హుసేన్, అబ్దుల్ ఘనీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో ముస్లిం సోదరులు షుకూర్, మన్సూర్, వలీ, పిట్టల జాకీర్, నజీర్, ఫీరా, ఖాజా పాల్గొన్నారు.

శుభకార్యం

బేతంచెర్ల: పట్టణంలోని ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్ సమీపాన నివాసం ఉంటున్న కంట్రాక్టర్ అబ్దుల్ ఖాదర్ అన్న కొడుకు అబ్దుల్ రహీమ్ వివాహం జరిగింది. కుటుంబ సభ్యుల ఆహ్వానం మేరకు ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి హాజరై శనివారం రాత్రి నూతన వధువరులను ఆశీర్వదించారు.

ఘనంగా రైతు దినోత్సవం

ప్యాపిలి: దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతిని పురస్కరించుకుని శనివారం రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మెట్టు వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జెడ్పీటీసీ బోరెడ్డి శ్రీరామిరెడ్డి, ఏపీఐసీసీ డైరెక్టర్ బోరెడ్డి పుల్లారెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు సంక్షేమ పథకాల గురించి వివరించారు.

డోన్ : దివంగత వైఎస్సార్ జయంతిని పురస్కరించుకొని రైతు దినోత్సవాన్ని స్థానిక వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కేడీసీసీ బ్యాంకు డైరెక్టర్ సీమ సుధాకర్‌రెడ్డిని ఏడీ అశోక్‌వర్ధన్‌రెడ్డి, ఏఓ అబ్దుల్‌షఫీ, మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ మల్లెంపల్లె రామచంద్రుడు, వైస్‌చైర్మన్ జాకీర్‌హుసేన్, జెడ్పీటీసీ బద్దల రాజ్‌కుమార్, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ చంద్రన్న యాదవ్, వైఎస్సార్ సీపీ బీసీ జిల్లా విభాగం అధ్యక్షుడు పోస్టుప్రసాద్, రాయలసీమ యూనివర్సిటీ ఈసీ మెంబర్ నాగభూషణంరెడ్డి ఘనంగా సత్కరించారు.


పలుకూరులో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు


అవుకులో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళలర్పిస్తున్న నాయకులు


కేక్ కట్ చేస్తున్న మల్కిరెడ్డి


కేక్ కట్ చేస్తున్న జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు

పేదల గుండె చప్పుడు.. వైఎస్సార్

- మహానేత ఆశయాలను సాధిద్దాం
- ఘనంగా వైఎస్ఆర్ 74వ జయంతి

కోవెలకుంట్ల: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రతి పేదవాడి గుండె చప్పుడని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి అన్నారు. శనివారం మహానేత 74వ జయంతిని పురష్కరించుకుని స్థానిక పవన్ ఏజెన్సీ సమీపంలో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం 25 కిలోల భారీ కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్ఆర్ ఐదున్నరేళ్లపాలన సువర్ణయుగమని, ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడా అమలు కాలేదన్నారు. ఆరోగ్యశ్రీ, ఉచిత విద్యుత్, ఫీజు రీయింబర్స్‌మెంట్, 108, 104 సేవలు, రుణమాఫీ, తదితర బృహత్తర పథకాలు ప్రవేశపెట్టిన ఘనత వైఎస్ఆర్‌కే దక్కుతుందని కొనియాడారు. వైఎస్ఆర్ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏపీ ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ కర్రా గిరిజా హర్షవర్ధన్‌రెడ్డి,మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మెట్ల సరళ, ఉపసర్పంచ్ జీసీఆర్ సూర్యనారాయణరెడ్డి, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ బీవీ నాగార్జునరెడ్డి, వివిధ గ్రామల సర్పంచ్‌లు ఎల్వీ సుధాకర్‌రెడ్డి, లోకేశ్వరరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, డీవీ శేషిరెడ్డి, మోహన్‌రెడ్డి, బాలమద్దిలేటి, వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జ్ భీమిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, జిల్లా ప్రచారకార్యదర్శి సిద్ధంరెడ్డి రాంమోహన్‌రెడ్డి,జిల్లా న్యాయ విభాగ కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి,నాయకులు ఎల్ఐసీ రామసుబ్బా రెడ్డి, అమడాల శంకరయ్య, కర్రా తేజారెడ్డి, చిక్కేపల్లి రామకృష్ణా రెడ్డి, చిక్కేపల్లి ప్రసాదరెడ్డి, భాస్కర్‌రెడ్డి, రాంమోహన్ రెడ్డి, నాగార్జునరెడ్డి, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా వైఎస్సార్ జయంతి

బనగానపల్లె: మండల కేంద్రం బనగానపల్లెతోపాటు గ్రామాల్లో శనివారం దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతిని ఘనంగా నిర్వహించారు. పలుకూరులో గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండం శేషిరెడ్డి, పారిశ్రామికవేత్త శనివారపు వెంకట్రామిరెడ్డి, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు గుండం నాగేశ్వరెడ్డి తదితరులు వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా టంగుటూరులో ఎంపీటీసీ సభ్యులు మహనందిరెడ్డి, గాలిహనుమంతురెడ్డి, లింగాల పెద్దశివారెడ్డి, వంగల సురేష్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలవేసి ఘననివాళులర్పించారు. అనంతరం కేక్‌కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు.

అవుకు: మండలంలో దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక చల్లా కార్యాలయం నుంచి ఎస్సీ కాలనీలోని వైఎస్సార్ విగ్రహం వరకు వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, అభిమానులు భారీ ర్యాలీ నిర్వహించా రు. ఎంపీపీ చల్లా రాజశేఖరరెడ్డి, సొసైటీ అధ్యక్షుడు చల్లా విజయ భాస్కర్‌రెడ్డి,సర్పంచ్ ముందా గుర్ర మ్మ, ఉపసర్పంచ్ చల్లా రఘునాథ్‌రెడ్డి, నాయకులు దుగ్గిరెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి, పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీ సాగిఅంది. అనంతరం అంబేడ్కర్ కాలనీలోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళుర్పించారు. కాలనీవాసులకు పండ్లను పంపిణీ చేశారు. అదేవిధంగా కాశీపురంలో వైఎస్సార్‌సీపీ నాయకులు అయ్యపురెడ్డి, రవీంద్రారెడ్డి, లోకేశ్వరరెడ్డి, తిరుమల్ ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతినినిర్వహించారు.

బనగానపల్లెరూరల్: ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి స్వగృహంలో దివంగత సీఎం డాక్టర్ వైఎస్సార్ 74 జయంతిని ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించి, కేక్‌కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, తనయుడు కాటసాని ఓబులరెడ్డి పండ్లు, బ్రెడ్డు పంపిణీ చేశారు. వైఎస్సా ర్ చేసిన సేవలు చిరస్మరణీయమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వైఎస్సార్‌సీపీ ప్రచార కార్యదర్శి సిద్ధంరెడ్డి రామ్మోహన్‌రెడ్డి. జెడ్పీటీసీ సభ్యురాలు లక్ష్మీసుబ్బమ్మ, మార్కెట్ యార్డు చైర్మన్ దీవెనమ్మ, పట్టణ సర్పంచ్ ఈసారి యల్లమ్మ, ముస్లింషేక్ కార్పొరేషన్ డైరెక్టర్ అబ్దుల్‌ఖైర్, వైఎస్సార్‌సీపీ నాయకులు అబ్దుల్‌ఫైజ్, నీలి శ్రీనివాసులు, మహబూబ్‌వలి, డాక్టర్ మహమ్మద్ హుస్సేన్, అంబటిరవికుమార్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, గాలివీరారెడ్డి, కృష్ణారెడ్డి, సుదర్శన్ రెడ్డి,కిశోర్, బాలు, కంబగిరి,వెంకటసుబ్బయ్య, గోపాల్‌శెట్టి, రోటో, రమణ, యల్లయ్య, దేవుడు,విజయ్‌గౌడ్, సురేష్, సజ్జాద్, నారాయణ, టి.శ్రీనివాసరెడ్డి, జనార్ధన్‌రెడ్డి, మోహన్‌బాబు, రామసుబ్బారెడ్డి, జీటీ వెంకట్రామి రెడ్డి, తమ్మడపల్లె వెంకట్రామిరెడ్డి, మట్టా దస్తగిరి, పిడతల తిరుపమయ్య, కృష్ణ, బాలక్రిష్ణ,ప్యారగాన్‌వాహబ్, లియాఖత్, ముర్తుజా, ప్రిన్స్‌టైలర్ బాషా తదితరులు పాల్గొన్నారు.


వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కాటసాని, జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల


బనగానపల్లెలో రోగులకు పండ్లు,బ్రెడ్డు పంపిణి చేస్తున్న ఎమ్మెల్యే రామిరెడ్డి,కాటసాని ఓబులరెడ్డి


వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న దృశ్యం

ప్రజల గుండెల్లో వైఎస్ఆర్‌కు చిరస్మరణీయ స్థానం

కొలిమిగుండ్ల: పల్లె పల్లె తిరిగి పాదయాత్ర చేసి సంక్షేమ పాలన అందించిన దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రజల గుండెల్లో ఎప్పటికీ చిరస్మరణీయ స్థానం ఉంటుందని జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి అన్నారు. వైఎస్ఆర్ జయంతిని పురష్కరించుకొని శనివారం కొలిమిగుండ్లలోని పార్టీ కార్యాలయంలో వైఎస్ఆర్‌సీపీ నాయకులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జెడ్పీ చైర్మన్ మాట్లాడుతు ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలనే సంకల్పంతో జలయజ్ఞం పేరుతో ప్రాజెక్టులు నిర్మించి రైతుల కన్నీళ్లు తుడిచిన మహనీయుడు వైఎస్ఆర్ అని కొనియాడారు. కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ మండల అధ్యక్షుడు అంబటి గుర్విరెడ్డి,జిల్లా పబ్లిసిటి వింగ్ అధ్యక్షుడు పేరం సత్యనారాయణ రెడ్డి,జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు లాయర్ మహేశ్వరరెడ్డి,హనుమంతుగుండం సొసైటీ అధ్యక్షుడు మూల ఈశ్వరరెడ్డి, కోవెలకుంట్ల మార్కెట్ యార్డు ఉపాధ్యక్షుడు రామసుబ్బయ్య, మండల ఉపాధ్యక్షుడు కృష్ణారెడ్డి, నందిపాడు సర్పంచ్ గుర్విరెడ్డి,నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి,నారాయణరెడ్డి,రాఘువరెడ్డి,పులి రామనాథరెడ్డి,బాష తదితరులు పాల్గొన్నారు.

సంజామల: మండల పరిధిలోని నొస్సం వైఎస్సార్ సీపీ కార్యాలయంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ మల్కిరెడ్డి వెంకట సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతిని నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కేక్ కట్ చేశారు. మల్కిరెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్ మరుపురాని మహనేత అన్నారు. రైతులను రాజు చేసిన మారాజు అని, జనంకోసం ఎందాకైనా వెళ్లే మహనేత అని కొనియాడారు. ఆకుమల్లలో వైఎస్సార్‌సీపీ నాయకులు గౌరిగారి నాగేశ్వర్ రెడి ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతిని నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కేక్ కట్ చేశారు.


బేతంచెర్లలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీపీ, చైర్మన్, నాయకులు


సిమెంట్ నగర్ గ్రామంలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న, వైఎస్సార్ నాయకులు


బుగ్గానిపల్లెలో వైఎస్సార్ జయంతి వేడుకలు


ఆర్ ఎస్ రంగాపురం గ్రామంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న దృశ్యం


అగ్రిటెక్ ల్యాబ్‌ను ప్రారంభిస్తున్న ఎంపీపీ రేగటి రాజశేఖర్‌రెడ్డి

జనం గుండెల్లో నిలిచిన వైఎస్సార్

డోన్ : దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జనం గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయే సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని రాష్ట్ర మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు, ఎంపీపీ రేగటి రాజశేఖర్‌రెడ్డిలు అన్నారు. వైఎస్సార్ జయంతి సందర్భంగా మంత్రి బుగ్గన స్వగృహంలో శనివారం వైఎస్సార్‌సీపీ నాయకుల సమక్షంలో కేక్ కట్ చేశారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులులర్పించారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల కోసం ఆరోగ్య శ్రీ, ఉచిత విద్యుత్, ఫీజు రీయింబర్స్‌మెంట్ లాంటి మరువలేని, మరుపురాని అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత వైఎస్సార్‌కే దక్కుతుందన్నారు.

వైఎస్సార్ సర్కిల్‌లో

కంబాలపాడుకు వెళ్లే రహదారిలో గల వైఎస్ఆర్ సర్కిల్‌లోని వైఎస్సార్ విగ్రహానికి నియోజకవర్గ పరిశీలకులు కోనా మురళీధర్‌రెడ్డి, బీసీ విభాగ జిల్లా అధ్యక్షుడు పోస్టుప్రసాద్, పట్టణ సచివాలయాల కన్వీనర్ కురుకుందు హరిలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్‌లు కోట్రికె హరికిషన్, జాకీర్ హుసేన్, జెడ్పీటీసీ బద్దల రాజ్‌కుమార్, కౌన్సిలర్లు ధారా హరినాథ్‌రెడ్డి, మల్లికార్జునరెడ్డి, కటిక వేణు, నాయకులు మిట్టా రవికుమార్, బుర్రు శ్రీధర్, ఎద్దుపెంట వెంకటేశ్వర్లు, పెండేకల్ హుసేన్, నాగిరెడ్డి, సురేష్, దుబాయ్ శ్రీను, మేకల రాజు, ప్రతాప్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యులు పాతపేట రఫి, కుమ్మరి రాజు పాల్గొన్నారు.

గ్రామ గ్రామాలలో

మండలంలోని వెంకటాపురం గ్రామంలో సర్పంచ్ రాణి, ఎంపీటీసీ సభ్యురాలు మహాలక్ష్మి, వైఎస్సార్‌సీపీ నాయకుడు మధుసూధన్‌రెడ్డిల ఆధ్వర్యంలో, వెంకటనాయునిపల్లెలో నాయకులు రాజు యాదవ్, కన్నపకుంటలో సర్పంచ్ కళ్యాణి, కోట్రాయి గ్రామంలో నాయకుడు గిడ్డారెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

బేతంచెర్ల : మండలంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతిని వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. శేషారెడ్డి హైస్కూల్ ఎదుట ఉన్న వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి, ఉర్దూ అకాడమీ సభ్యులు మూర్తుజావలీ, స్టేట్ మెనార్టీ కార్పొరేషన్ డైరక్టర్ ఖాజా, వాల్మీకి ఫెడరేషన్ డైరక్టర్ మురళీకృష్ణ, మద్దిలేటి స్వామి ఆలయ చైర్మన్ రామ చంద్రుడు, సింగిల్ విండో అధ్యక్షులు నారాయణ తదితరులు పూలమాలలు వేసి నివాళుర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్డు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రంగస్వామి, వైఎస్సార్ సీపీ నాయకులు వెంకటేశ్వర్‌రెడ్డి, శేఖరయ్య, గూని నాగరాజు, నాగేశ్వరరావు, నాగేశ్వర్‌రెడ్డి, దస్తగిరి, బలరాముడు, తిరుమలేశ్వర్‌రెడ్డి, అజాం, జశ్వంత్ రెడ్డి, ఎద్దులన్న, కిరణ్, నిరంజన్, శ్రీను, ఖాజ, సలీమ్, హరి, మధు సూదన్ రెడ్డి,తిమ్మయ్య, కౌన్సిలర్‌లు చింతల నాగిరెడ్డి, మధు, గోరుమానుకొండ, ఆర్ఎస్ రంగాపురం, గూటుపల్లె సర్పంచ్‌లు వెంకటేశ్వర్లు, గుమ్మగాల రాజు, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

– మండల పరిధిలోని సిమెంట్‌నగర్‌లో వైఎస్సార్ సీపీ నాయకులు యాకోబ్, శంకరయ్య, బాబా కాశీమ్, జాకబ్, ఐజయ్య, సుశీలయ్య, కాశీం ఫీరా, మౌలాలీ ఆధ్వర్యంలో కొత్త బస్టాండులోని వైఎస్సార్ విగ్రహం వద్ద పూలమాలలువేసి నివాళుర్పించారు. ఆర్ఎస్‌రంగాపురంలో సర్పంచ్ గుమ్మగాల్లరాజు, ఎంపీటీసీ నాగ శేషు, నాయకులు మోహన్‌రెడ్డి, తిమోతి, సత్యం రెడ్డి, ఆర్ కొత్తపల్లెలో సర్పంచ్ మహాలక్ష్మి, ఎంపీటీసీ మునేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి నిర్వహించారు. అదేవిధంగా అంబాపురం సచివాలయంలో మాజీ సర్పంచ్ యాదగిరి వెంకటేశ్వర్లు, మల్లికార్జున రెడ్డి, రామ్ మోహన్‌రెడ్డి, బుగ్గానిపల్లెలో నగర పంచాయతీ వైస్ చైర్మన్ నాగ వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ రంగస్వామి, మధు ఆధ్వర్యంలో యువకులు వైఎస్సార్ జయంతి వేడుకలు నిర్వహించారు.

ప్యాపిలి: స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో శనివారం దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతిని నాయకులు, కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు. వైఎస్సార్ చిత్రపటానికి జెడ్పీటీసీ బోరెడ్డి శ్రీరామిరెడ్డి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మెట్టు వెంకటేశ్వర్ రెడ్డి, ఉప సర్పంచ్ గడ్డం భువనేశ్వర్ రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ బొర్రా మల్లికార్జున రెడ్డి తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి పరస్పరం పంచుకున్నారు. కార్యక్రమంలో ఏపీఐసీసీ డైరెక్టర్ బోరెడ్డి పుల్లారెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షులు బోరెడ్డి రాము, వైఎస్సార్ సీపీ నాయకులు రాజా మురళీకృష్ణ, శ్రీని వాసరెడ్డి, జంగం చంద్రశేఖర్, కొండయ్య, బోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, సోమశేఖర్, షాషావలి, పాండు, మస్తాన్ ఖాన్, పెద్దిరాజు పాల్గొన్నారు.

– జలదుర్గంలో కోఆప్షన్ మెంబర్ అబ్దుల్ రసూల్ ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి నిర్వహించారు. వైఎస్సార్ చిత్ర పటానికి ఎంపీటీసీ జయరామయ్య, సీనియర్ నాయకుడు రంజాన్, వైఎస్సార్ సీపీ నాయకులు రంజాన్, హుసేన్‌వలి, నబిరసూల్, సలిమాబీ, బాషా, నాగరాజు తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

రైతు బాంధవుడు వైఎస్సార్

డోన్ : రైతు బాంధవుడు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని రాష్ట్ర మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు, మార్కెట్‌యార్డు చైర్మన్ రాజా నారాయణమూర్తి అన్నారు. స్థానిక వ్యవసాయ మార్కెట్‌కమిటీ కార్యాలయ ఆవరణలో రూ.55లక్షలతో నిర్మించిన వైఎస్ఆర్ అగ్రిటెక్ ల్యాబ్‌ను ఎంపీపీ రేగటి రాజశేఖర్‌రెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు అశోక్‌వర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్ పంటల బీమా పథకం కింద డోన్ నియోజకవర్గానికి రూ.15కోట్లు మంజూరయ్యాయని, త్వరలోనే ఈ మొత్తాన్ని రైతుల ఖాతాల్లో జమచేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ సీమసుధాకర్‌రెడ్డి, మార్కెట్ యార్డు వైస్‌చైర్మన్ ఓబులాపురం మదన్, జెడ్పీటీసీ బద్దల రాజ్‌కుమార్, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ మల్లెంపల్లె రామచంద్రుడు, మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్, వైస్‌చైర్మన్ జాకీర్ హుసేన్, బేతంచెర్ల, డోన్ వ్యవసాయ సలహామండలి అధ్యక్షులు గాజుల సంజీవులు, చంద్రన్న, సింగిల్‌విండో చైర్మన్ తిరుమలరెడ్డి, మార్కెట్ యార్డు సెక్రటరీ మధుకృష్ణారెడ్డి, కౌన్సిలర్లు దినేష్‌గౌడ్, నాగేంద్ర, సుంకన్న, వైఎస్సార్‌సీపీ నాయకులు నాగభూషణం రెడ్డి, ఎంపీడీఓ శ్రీనివాసులు, అగ్రికల్చర్ ఏఓ అబ్దుల్ షఫీ తదితరులు పాల్గొన్నారు.


వైఎస్సార్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు


డోన్ వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో కేక్‌కట్ చేస్తున్న నాయకులు


డోన్ వైఎస్సార్ సర్కిల్‌లో రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి నివాళులర్పిస్తున్న దృశ్యం


వెంకటాపురం గ్రామంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం


కోట్రాయి గ్రామంలో నివాళలర్పిస్తున్న నాయకులు

అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు

బనగానపల్లె: అర్హతే ప్రామాణికంగా కులాలు, మతాలు, పార్టీలకు అతీతంగా పేదలకు సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు.మండలంలోని నందవరం గ్రామంలో శనివారం సాయంత్రం ఎమ్మెల్యే గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు. నందవరం చేరుకున్న ఎమ్మెల్యేకు గ్రామస్తులు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. సర్పంచ్ ఖైరూన్‌బీ, ఎంపీటీసీ కంపమళ్ల సుజాత, చౌడేశ్వరిదేవి ఆలయ మాజీ చైర్మన్ పీఆర్ వెంకటేశ్వరరెడ్డి, గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకులు పీఆర్ మురళీమోహన్‌రెడ్డి, తులసిశ్వరరెడ్డి, చెన్నారెడ్డి తదితర నాయకులు, అధికారులతో కలిసి గ్రామంలో ఎమ్మెల్యే విస్తృతంగా పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వివరించడంతోపాటు ప్రజలతో మాట్లాడి సమస్యలపై ఆరా తీశారు. అర్హత ఉండి కూడా సంక్షేమ పథకాలు అందని పేదలు ఉంటే తెలుపాలని, అధికారులతో మాట్లాడి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఆయా కుటుంబాలకు ప్రభుత్వం నుంచి వర్తించిన సంక్షేమ పథకాల వివరాల బుక్‌లెట్లను లబ్ధిదారులకు అందజేశారు. ఎమ్మెల్యే కాటసాని మాట్లాడుతూ ప్రజల వద్దకే పాలన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ లక్ష్యమని, ఆ దిశగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారన్నారు. ఏ ఒక్క పేద సంక్షేమ పథకాలకు దూరం కాకూడదనే సీఎం లక్ష్యమన్నారు. సాంకేతిక సమస్యల మూలంగా సంక్షేమ పథకాలు అందక మిగిలిన అర్హులను గుర్తించడంతో పాటు 11 రకాల ప్రజా సేవలు అందజేసేందుకు చేపట్టిన జగనన్న సరక్షను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శివరామయ్య, ఏఈ రమణ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సాయికృష్ణ, వైఎస్సార్‌సీపీ నాయకులు చిన్ని ఓబులరెడ్డి, దశరథరామిరెడ్డి, సుదర్శన్‌రెడ్డి, పీరా, సుబ్రహ్మణ్యం, మారుతి, లోకేశ్వరరెడ్డి, పీఎల్‌నరసింహారెడ్డి, రామేశ్వరరెడ్డి, పార్థసారథిరెడ్డి, భక్తవత్సల రెడ్డి, శేషాశేయనారెడ్డి, గోపాల్‌రెడ్డి, గోపాల్‌శెట్టి, నరసింహారెడ్డి,పెద్ద వెంకటసుబ్బయ్య, కె.సుధాకర్‌రెడ్డి, వడ్డెరమణ, బాలయ్య రంగరావు, వడ్డె సుబ్బరాయుడు, కుళ్లాయి, పూలరాజు, ఖాసీం, చింతమాన్ ఆదాంజిల్లెల్ల వలి, సోగ్గాడు తదితరులు పాల్గొన్నారు.


బుక్‌లెట్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే కాటసాని

రైతు సంక్షేమానికి పెద్దపీట

- వైఎస్సార్ అగ్రిల్యాబ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కాటసాని, జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల

కోవెలకుంట్ల: రైతుల కష్ట నష్టాలను తెలుసుకున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్దపీట వేసిందని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి తెలిపారు. స్థానిక మార్కెట్‌యార్డు ఆవరణలో రూ. 55 లక్షలతో నూతనంగా నిర్మించిన వైఎస్సార్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌ను శనివారం ప్రారంభించారు. కార్యక్రమానికి జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, ఏపీ ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ కర్రా గిరిజా హర్షవర్ధన్‌రెడ్డి, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ బీవీ నాగార్జునరెడ్డి, మండల ఉపాధ్యక్షురాలు షాజహాన్, మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ మెట్ల సరళ, ఉపసర్పంచ్ జీసీఆర్ సూర్యనారాయణ రెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి నాణ్యమైన విత్తనాలు, కల్తీలేని రసాయన ఎరువులు, క్రిమి సంహారక మందులను సరఫరా చేయడంతోపాటు వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తెచ్చారన్నారు. 2019 నుంచి ఇప్పటి వరకు బనగానపల్లె నియోజకవర్గంలోని ఆయా మండలాల్లో పంటనష్ట పరిహారం కింద 59,721 మంది రైతులకు రూ. 81.51 కోట్లు, రైతు భరోసా పథకం ద్వారా 42 వేల మంది రైతులకు రూ. 196 కోట్లు, గత ఏడాది ప్రకృతివైపరీత్యాలు, పంటకోత ప్రయోగం ఆధారంగా పంటనష్టం సంభవించిన 1,548 మంది రైతులకు రూ. 3.65 కోట్లను వారి ఖాతాల్లో జమ చేసిందన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల ఇన్‌చార్జ్ భీమిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, ముక్కమల్ల మాజీ సర్పంచ్ పోచా వెంకట్రామిరెడ్డి, వ్యవసాయ శాఖ ఏడీఏ సుధాకర్, ఏఓలు నిరంజన్, సుధాకర్‌రెడ్డి, జ్యోతి, వైఎస్సార్‌సీపీ నాయకులు కలుగొట్ల మధుసూదన్‌రెడ్డి, బూస భాస్కర్‌రెడ్డి, రేవనూరు హరినాథరెడ్డి, రామసుబ్బారెడ్డి, వీరారెడ్డి, గడ్డం వరప్రసాదరెడ్డి, గజ్జెలరెడ్డి, దశరథ రామిరెడ్డి, సూర్యశేఖర్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.


వైఎస్సార్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాటసాని, జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల

రైతుల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

బనగానపల్లెరూరల్: పాడి రైతుల సంక్షేమ, ఆర్థికాభివృద్ధే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి,జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డిలు అన్నారు. శనివారం స్థానిక పశువైద్యశాల ఆవరణలో రూ.4.50లక్షలతో అధునీకరించిన నియోజకవర్గస్థాయి పశు వ్యాధి నిర్ధారణ ప్రయోగశాల భవనాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మూగజీవాల ఆరోగ్య సంరక్షణకు సైతం చర్యలు తీసుకున్నారన్నారు. ఇప్పటికే సంచార పశువైద్య వాహనం అందుబాటులోకి వచ్చిందని గుర్తు చేశారు. అనంతరం వైఎస్సార్ రైతు దినోత్సవం సందర్భంగా కేక్‌కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ వైద్యాధికారి డాక్టర్ వెంకటసుబ్బారెడ్డి, ఆళ్లగడ్డ డీఈ వరప్రసాద్, ఏడీఏలు మారతిసకారామ్, వీరబ్రహ్మం, పశువైద్యులు డాక్టర్ బ్రహ్మనందరెడ్డి, రామ్‌కుమార్‌రెడ్డి, అశోక్‌కుమార్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు లక్ష్మీసుబ్బమ్మ, మార్కెట్‌యార్డు అధ్యక్షురాలు దీవెనమ్మ, ఉపాధ్యాక్షులు జనార్దన్‌రెడ్డి, సర్పంచ్ ఈసారి యల్లమ్మ, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రామ్మోహన్‌రెడ్డి, నాయకులు బాలు, యల్లయ్య, రమణ, వెంట్రామిరెడ్డి,శ్రీనివాసరెడ్డి, మోహన్‌బాబు, కంబగిరి పాల్గొన్నారు.